



ప్రజా సంక్షేమానికి పెద్ద పీట

భాకరాపేట: ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో దేవేంద్రబాబు అన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం సర్పంచ్ మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందించడంలో ఎలాంటి దళారీ వ్యవస్థకు ఆస్కారం లేకుండా నేరుగా అందించడం ద్వారా ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ సోమశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మదనమోహనరాజు, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, అక్బర్, ఇర్షాద్, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో

పారిశుధ్య కార్మికులకు వస్తుసామగ్రిపంపిణీ

తిరుపతి మంగళం: మంగళం రణధీర్‌పురం గ్రామ పంచాయతీలోని పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ లీలావతి ఆధ్వర్యంలో శుక్రవారం బట్టలు, టపాసులతో పాటు సోపులు, నూనెలను పంపిణీ చేశారు. మంగళం రణధీర్‌పురం, సప్తగిరి నగర్ వైఎస్ఆర్ సీపీ ఇన్‌చార్జ్‌లు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేస్తున్న సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దుస్తులు, టపాసులు, నూనె, సోపులు అందజేశామన్నారు.


దుస్తుల పంపిణీ

ఘనంగా ధన్వంతరి హోమం

తిరుపతి తుడా: జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రామచంద్ర పుష్కరిణి సమీపంలోని వీజే ఆయుర్వేద ఆస్పత్రిలో ధన్వంతరి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి అధినేత డాక్టర్ జ్యోతికుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ హోమంలో పాల్గొన్న 200 మందికి ధన్వంతరి కంకణాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అందరికీ ఆయుర్వేదం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



ధన్వంతరి హోమం

19వ వార్డులో ఆయుధపూజ

తిరుపతి తుడా: 19వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ ఆరణి సంధ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య వాహనాలను అలంకరించి, పూజ నిర్వహించి కార్మికులందరికీ ఆతీథ్మయ విందు ఆమె ఏర్పాటు చేశారు. డాక్టర్ అన్వేష్, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

విజేతల ఎంపిక

తిరుపతి కల్చరల్: కొత్త వీధిలోని శ్రీసోము టెక్స్‌టైల్స్ షోరూంలో దీపావళి సందర్భంగా లక్కీడిప్ ద్వారా శుక్రవారం విజేతలను ఎంపిక చేశారు. ఇందులో ప్రథమ బహుమతి కొర్లగుంటకు చెందిన నరసింహులు బైక్‌ను, రెండవ బహుమతి ఏసీని పుష్పరాజ్, మూడో బహుమతి టీవీని భాస్కర్‌రెడ్డి గెలుచుకున్నారు. విజేతలకు శ్రీసోము టెక్స్‌టైల్స్ అధినేత కె.సోమశేఖర్ బాబు బహుమతులు అందజేశారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తిరుపతి రూరల్: తిరుపతిలోని అలిపిరి 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎస్పీడీసీఎల్ తిరుపతి డివిజన్ ఈఈ వాసుదేవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రుయా ఆసుపత్రి, బర్డ్స్ ఆసుపత్రి, స్విమ్స్, అలిపిరి టోల్‌గేట్, కేబీ లేఅవుట్, పాత ప్రసూతి ఆసుపత్రి రోడ్డు, అనంత వీధి, చెన్నారెడ్డికాలనీ, సింగాలగుంట, అంబేడ్కర్‌కాలనీ, గాలివీధి, టీ నగర్, మాడ వీధి, ఎన్జీవోస్ కాలనీ, ఖాదీకాలనీ, రామచంద్రనగర్, శాంతినగర్, వరదరాజనగర్, యశోదనగర్, సిరిపురంకాలనీ, కేటీ రోడ్డు, సప్తగిరినగర్, తిరుమల బైపాస్‌రోడ్డు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్వో సిస్టం ప్రారంభం

తిరుపతి సిటీ: ఎస్వీయూ ఓఆర్ఐలో శుక్రవారం ఉప కులపతి ఆచార్య కె.రాజారెడ్డి ఆర్వో సిస్టం ప్రారంభించారు. ఓఆర్ఐ ప్రాంగణంలో ప్రాచీన వెంకటేశ్వర స్వామి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు.

● చెవిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ


ప్రభుత్వ విప్ చెవిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బొల్లినేని శుభగిరి, చెర్లోపల్లి నాయకులు


ఎమ్మెల్యే చెవిరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న తిరుచానూరు నాయకులు





